క్లుప్తంగా

కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కమాన్‌పూర్: సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులను ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ నాయకులు శనివారం తహసీల్దార్ వంగల మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న, అశోక్, సదానందం, సమ్మయ్య, కొమురయ్య, తదితరులున్నారు.

9న విద్యుత్ వినియోగదారుల సదస్సు

సుల్తానాబాద్ : ఈనెల 9న పట్టణంలోని మార్కండేయ కాలనీలోని సబ్ స్టేషన్ లో విద్యుత్ వినియోగదారుల ఫోరం సదస్సు నిర్వహిస్తున్నట్లు సహాయ డివిజనల్ ఇంజినీర్ వేంకటేశ్వర్లు , సబ్ ఇంజినీర్ రంగు శంకరయ్య తెలిపారు. సుల్తానాబాద్, కాట్నపల్లి, కనుకుల, ఎలిగేడు సబ్ స్టేషన్ల పరిధిలోని వినియోగదారులు హాజరుకావాలన్నారు. సమావేశానికి వినియోగదారుల ఫోరం చైర్మన్ ఎన్వీ వేణుగోపాలాచారి హాజరుకానున్నారని తెలిపారు.

బీజేపీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న సునీల్‌రెడ్డి

మంథని: అవినీతి, అక్రమాలతో ప్రజలు విసుగు చెందారని, ఇక్కడి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని భట్టుపల్లికి చెందిన సుమారు వందమంది మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు గొట్టం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి క్రాంతికుమార్, ముత్తారం మండల అధ్యక్షుడు కుమార్, నాయకులు మేకల మల్లయ్య, చిన్న వేన సునీల్, కండెల సమ్మయ్య, మల్లికార్జున్, అమ్ము శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నియామకం

సుల్తానాబాద్ : కనుకుల గ్రామానికి చెందిన గరిగంటి కుమార్ బాబును బీఆర్ఎస్ బీసీసెల్ మండల అధ్యక్షుడిగా నియమిస్తూ పార్టీ మండల అధ్యక్షుడు పురం ప్రేమ్‌చందర్ రావు, ఎంపీపీ బాలాజీ రావు నియామకం పత్రం అందజేశారు. శనివారం మండలకేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో వారు మాట్లాడారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు ఆయనను ఘనంగా సన్మానించారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు వీరగోని సుజాత, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఫకీర్ యాదవ్, ప్రజాప్రతినిధులు కోట రాంరెడ్డి, మోరపల్లి మోహన్ రెడ్డి, కర్క శంకర్ రెడ్డి, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు

కరపత్రాల పంపిణీ

రామగుండం: పట్టణంలో తెలంగాణ లేబర్ పార్టీ ఇంటింటా ప్రచారం చేపట్టింది. ఈ సందర్భంగా టీఎల్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేశ్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడారు. బోయే సాధారణ ఎన్నికల్లో టీఎల్‌పీకి ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటా కరపత్రాలు పంపణీ చేశారు. టీఎల్‌పీ ప్రతినిధులు గొర్రె అఖిల్‌వర్మ, చిట్యాల మోహన్‌రెడ్డి, కన్నం భానుచందర్, చలిగంటి ఓదెలు, జక్కం కవిత, పొన్నం రజిత, కవిత, కనకలక్ష్మి, కుమారి, పద్మ, శారద, పద్మ, తదితరులున్నారు

చేపపిల్లల పంపిణీని అడ్డుకున్న మత్స్యకారులు

రామగిరి: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉచిత చేప పిల్లల పంపిణీని శనివారం మత్స్యకారులు అడ్డుకున్నారు. చేపపిల్లల సైజు తక్కువగా ఉండటంతో వదిలితే ఎలాంటి దిగుబడి రాదని జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ అనవేని మొగిళి అన్నారు. మండలంలోని 7 సొసైటీ సంఘాల పరిధిలోని 51 చెరువులకు 4 లక్షల 29 వేల 114 చేపపిల్లల పంపిణీని మత్స్యకారులు నిరాకరించారు. దీంతో ఎంపీపీ ఆరెల్లి దేవక్క, జెడ్పీటీసీ శారద, వైస్ ఎంపీపీ శ్రీదేవి, సర్పంచ్ పద్మ వెనుదిరిగారు.ఈ విషయపై జిల్లా మత్స్య శాఖ అధికారి భాస్కర్‌ను వివరణ కోరగా మత్స్యకారుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

ఆయన నేత్రాలు సజీవం

రామగిరి: మండలకేంద్రంలోని సెంటనరీకాలనీ శ్రీలంక క్వార్టర్‌లో నివాసముంటున్న ఐలి ముత్తయ్య (80) శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబ సభ్యులు ఆయన నేత్రాలను దానం చేసేందుకు ముందుకొచ్చారు. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు లింగమూర్తి ఆధ్వర్యంలో టెక్నీషియన్ ఆరిఫ్ ద్వారా నేత్రాలను సేకరించి హైదరాబాద్‌లోని వాసన్ ఐ బ్యాంకుకు తరలించారు. ఫౌండేషన్ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రత్యామ్నాయ రోడ్డు ఏది ?

- కుందనపల్లి శివారులో కొనసాగుతున్న రైల్వేట్రాక్ పునరుద్ధరణ పనులు
- ప్రత్యామ్నాయ రహదారి లేకపోవడంతో వాహనదారుల ఇక్కట్లు
- మరో రెండ్రోజులూ తిప్పలే..



రైల్వే ట్రాక్ వద్ద మరమ్మతు చేస్తున్న సిబ్బంది

రామగుండం: రామగుండం–రాఘవపూర్ మధ్య కుందనపల్లి గ్రామ శివారులో ప్రధాన రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనులు మూడ్రోజులుగా కొనసాగుతుండగా మరో రెండ్రోజులు పట్టనున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనులతో ఐటీసీ, బద్రిపల్లి, మల్యాలపల్లి, మొగల్‌పహాడ్ గ్రామాలకు కుందనపల్లి, రైల్వేస్టేషన్‌తో సంబంధాలు తెగిపోయాయి. కాగా రైల్వేస్టేషన్‌కు వచ్చేవారికి, రాజీవ్ హైవే రహదారికి వెళ్లేవారు ట్రాక్ దాటితే వెళ్లే పరిస్థితి ఉండగా ప్రస్తుతం అదనంగా మూడు కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. రైల్వే అధికారులు ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటు చేయకుండానే ఏటా ట్రాక్ మరమ్మతుల పేరుతో వారం రోజులుగా గేటువేసి రాకపోకలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించడంపై గ్రామాల ప్రజలు అధికారుల నిర్ణయంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఐదు రైల్వేలైన్లు

సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోనే కుందనపల్లి రైల్వే గేట్‌వద్ద అత్యధిక రైల్వే లైన్లు ఉన్నాయి. ఇక్కడ ఐదు రైల్వే లైన్లు ఉండడంతో గంటలో 45 నిమిషాలు గేటు వేసి ఉంటుంది. ఇందులో మూడు గ్రాండ్ రూట్‌లో (న్యూఢిల్లీ–చెన్నై ప్రధాన) లైన్లు ఉండగా, గోదావరి బొగ్గు గనులకు ఒక రైల్వే లైన్, మరొకటి ఇంధన నిల్వల డిపోలకు వెళ్లే రైల్వేలైన్లు ఉన్నాయి. ఇప్పటికే రైల్వేశాఖ వంతెన నిర్మాణాలు చేపట్టి గేట్లను ఎత్తివేస్తామని ప్రకటించినా కుందనపల్లి, పెద్దంపేట రైల్వేగేట్ల వంతెన నిర్మాణం కార్యరూపం దాల్చలేదు. ద్విచక్రవాహనాలను గేటు వద్ద పార్కింగ్ చేసి రాజీవ్ రహదారిపైకి చేరుకుంటున్నారు. అత్యవసరంగా ఆస్పత్రికి వెళ్లే క్రమంలో గేటు వేసి ఉండడంతో ప్రాణాలు పోయిన సందర్భాలున్నాయి. 108 అంబులెన్స్ ఇప్పటికీ కుందనపల్లి గ్రామానికి రాకపోవడం గమనార్హం.

రైల్వేగేటుతో సమస్యలు

రాజీవ్ రహదారిపై ఉన్న ఐటీసీ, హెచ్‌పీసీఎల్ డిపోలకు చెందిన వందలాది మంది సిబ్బంది గేటు వేసి ఉండడంతో అక్కడే వాహనాలు పార్క్ చేసి నడిచి వెళ్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆస్పత్రికి వెళ్లాలంటే వందలాది రూపాయలు వెచ్చించి జిల్లాకు వెళ్లాలంటే ఆటోలో మజీదుకార్నర్ మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి. భూగర్భ వంతెన నిర్మిస్తే సౌకర్యంగా ఉంటుంది.

మూడు కిలోమీటర్లు తిరిగి వెళ్తున్నా



గోదావరి ఖనిలో కాలేజీలో చదువుతున్నా. రోజూ ఐటీసీ రాజీవ్ రహదారి వద్ద బస్సు ఎక్కేవాడిని. ప్రస్తుతం గేటువేసి ఉండడంతో మజీద్‌కార్నర్ మీదుగా మూడు కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సి వస్తోంది. ఆటోల్లో చాలా డబ్బులు ఖర్చవుతున్నాయి. జీఎం పర్యటనల కోసం కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేస్తున్న రైల్వేశాఖ ప్రజల సౌకర్యాన్ని విస్మరించడం సరికాదు.

– వస్తం సాయి, అక్బర్‌నగర్

'హామీలతో మభ్యపెడుతున్న బీఆర్ఎస్'



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ధర్మారం: బీఆర్ఎస్ ప్రభుత్వం బడ్జెట్‌లేని పథకాలను ప్రవేశపెడుతూ ప్రజలను మభ్యపెడుతుందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గజ్జల స్వామి ఆరోపించారు. గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలో శనివారం కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీ పథకాల కార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతూ.. భోజన పథకం ఏజెన్సీలకు బిల్లులు చెల్లించని ప్రభుత్వం బ్రేక్‌ఫాస్ట్ పథకం పెట్టి ఏజెన్సీలను మోసం చేస్తోందన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ కార్డు ప్రవేశపెట్టి పేదలకు ఉచిత వైద్యం అందిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం ఆస్పత్రులకు బిల్లులు చెల్లించకుండా పేద ప్రజలకు వైద్యం అందని ద్రాక్షలా చేస్తోందదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ హామీలతో పాటు రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ అందిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలకుర్తి రాజేశంగౌడ్, నాయకులు కోమిటిరెడ్డి దెవేందర్ రెడ్డి, గడ్డం కోమురెల్లారెడ్డి, కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పాలకుర్తి: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను అర్హులైన వారిని సీనియారిటీ ఆధారంగా కాంట్రాక్ట్ బేసిక్‌గా పదోన్నతి కల్పించాలని కేశోరాం కంపెనీ పర్మినెంట్ కార్మికసంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డి కేశోరాం ప్లాంట్‌హెడ్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి కోరారు. శనివారం ప్లాంట్‌హెడ్‌ను ఆయన చాంబర్‌లో పలువురు కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఇక్కడ పర్మినెంట్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మహేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, కార్మికులు రమేశ్, రాజునాయక్, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు

గోదావరిఖని: సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు శనివారం ఆర్ఎల్‌సీ కార్యాలయంలో పలు యూనియన్లు తమ నామినేషన్ పత్రాలు దాఖలు చేశాయి. ఇందులో భాగంగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు ఆర్ఎల్‌సీ సాహూకు తమ నామినేషన్ పత్రాలు అందజేశారు. యూనియన్ ప్రతినిధి వి.సుధారాణి తదితరులు ఉన్నారు.

ఏకగ్రీవ ఎన్నిక

పెద్దపల్లిరూరల్: జిల్లా పత్రికా ఏజెంట్ల సంఘం అధ్యక్షుడిగా దిడ్డి రాజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా సాబిర్‌పాషా, సోమ అంజయ్య, ప్రధానకార్యదర్శిగా ముస్తఫా, కోశాధికారిగా మార్క రాజు, సంయుక్త కార్యదర్శిగా తరుణ్, వెంకటరమణ, లీగల్ అడ్వైజర్‌గా ఆసరి రమేశ్, పోగ్రాం ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేశం, రాకేశ్, గౌరవ సలహాదారుగా సతీశ్‌ను ఎన్నుకున్నారు.

చెక్కు అందజేత

రామగిరి: మండలంలోని నాగెపల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సర్పంచ్ కొండవేన ఓదెలు గ్రామ పంచాయతీ నిధుల నుంచి రూ.50వేల చెక్కును అందజేశారు. గ్రామ ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించి పంచాయతీ నిధుల నుంచి చెక్కును అందజేసినట్లు సర్పంచ్ తెలిపారు. ఉపసర్పంచ్ అనిల్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన అడ్లూరి లక్ష్మి (62) చికిత్స పొందుతూ శనివారం మృతిచెందిందని ఎస్సై మహేందర్ తెలిపారు. లక్ష్మి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు స్థానిక ప్రాథమిక చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతిచెందింది. మృతురాలి భర్త రాంచంద్రం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నిరుపేదల కోసమే గ్యారంటీ పథకాలు



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

కాల్వశ్రీరాంపూర్: రాష్ట్రంలో తిరిగి ఇందిరమ్మ రాజ్యం సాధించుకుందామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే విజయరమణా రావు పిలుపునిచ్చారు. మండలంలోని జాఫర్‌ఖాన్‌పేటలో శనివారం విజయరమణరావు ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మహిళలకోసం, నిరుపేదల కోసం కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలు ప్రకటించిందన్నారు. బీఆర్ఎస్‌కు మరోసారి ఓటువేసి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు గాజనవేన సదయ్య అధ్యక్షతన నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్, మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు కలీమొద్దీన్, సఫీరొద్దీన్, బాబా, జిల్లా నాయకులు బాజీ పటేల్, మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు శివరామకృష్ణ, మాజీ ఎంపీటీసీ కొమురయ్య, మాజీ సర్పంచు సతీశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని వినతి



ఎంపీడీవోకు సమ్మె నోటీస్ అందజేస్తున్న ఆశావర్కర్లు

సుల్తానాబాద్ : ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని కోరుతూ ఎంపీడీవో శశికళకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రతతో పాటు హెల్త్ కార్డులు, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. పని భారం తగ్గించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు రూ.వెయ్యి చొప్పున 16 నెలల బకాయిలు వెంటనే జమ చేయాలన్నారు. ప్రసూతి సెలవులపై సర్కార్ వెంటనే ఉత్తర్వు జారీ చేయాలని డిమాండ్ చేశారు. రమ, కోమల, స్వప్న, స్వరూప, సుజాత, సుగుణ, కళావతి, విజయ, సుగుణ, మమత, స్వప్న, సంధ్య, రమణ, అంజమ్మ, లావణ్య, స్వప్న తదితరులున్నారు.

'విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి'



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి, తాము అకున్న లక్ష్యాలను సాధించాలని ప్రిన్సిపాల్ మైత్రేయి అన్నారు. విద్యార్థినులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఇంటర్ నోడల్ అధికారి కల్పన, బాలుర కాలేజీ ప్రిన్సిపాల్ సుదర్శన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నరహరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కమాన్‌పూర్: మండలంలోని రొంపికుంటకు చెందిన గన్నేవరపు సమ్మయ్యకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.లక్షా 25వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును శనివారం బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. ఇక్కడ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, నాయకులు తిరుపతి, రవి, మల్లేశ్, భాస్కర్, అనిల్, రాములు, కొమురయ్య, తతరులు పాల్గొన్నారు.

✦ జాతీయ సేవారత్న అవార్డుకు ఎంపిక

ధర్మారం: మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన అలియన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం అధ్యక్షుడు కొత్త మోహన్‌ను 2023 గాను బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అవార్డుకు ఎంపిక చేసింది. అవార్డు సెలక్షన్ కమిటీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ హైదరాబాద్‌లో మోహన్‌కు ఆహ్వానపత్రం అందజేశారు. మోహన్ ఈనెల 15న న్యూఢిల్లీలో అవార్డును అందుకోనున్నట్లు రాధాకృష్ణ తెలిపారు. అలియన్స్ క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టినందుకు మోహన్‌కు అవార్డు అందిస్తున్నట్లు తెలిపారు.

✦ 11లోపు దరఖాస్తుల స్వీకరణ

పెద్దపల్లిరూరల్: జిల్లాలో ఆయూష్ విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ఈనెల 11లోగా అర్హత కలిగిన వారు దరఖాస్తులు చేసుకోవాలని డీఎంహెచ్‌వో ప్రమోద్‌కుమార్ కోరారు. జాతీయ ఆరోగ్య మిషన్‌కింద ఆయూష్ విభాగంలో వైద్యాధికారి, ఆయుర్వేద ఫార్మాసిస్ట్ 03, హోమియోపతి, యునాని ఫార్మాసిస్టు, స్వీపర్ కం నర్సింగ్ ఆర్డర్లీ 3 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.

✦ కుటుంబ సమేతంగా ఒకే వేదికపైకి..

రామగుండం: పట్టణంలోని జెడ్పీ పాఠశాలలో1986–87 చదివిన పదో పదో తరగతి పూర్వ విద్యార్థులు హైస్కూల్ సమీపంలోని ఫీల్డ్ హాస్టల్ మైదానంలో ఒకే వేదికపై కుటుంబ సమేతంగా కలుసుకోనున్నారు. శనివారం కార్యక్రమ నిర్వహణపై సమావేశమయ్యారు. పాఠశాలకు ఎనిమిది సీసీ కెమెరాలు, ఇంటర్‌నెట్ సౌకర్యం, నిరుపేదలకు సాయం తదితర కార్యక్రమాలపై చర్చించారు. అబ్దుల్ తఖీ, జోసెఫ్, ఆశలత, జగదీశ్ నందిని, ఉషారాణి, విజయనిర్మల, సి.రాజు, గాదె అశోక్, సిమ్మని ప్రసాద్ తదితరులున్నారు.

గీత కార్మికులకు సన్మానం



ఎలిగేడు: మండలంలోని ముప్పిరితోటలో గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులను శనివారం ఏగోలపుకుమార్‌గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఏగోల పు సదయ్యగౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గౌడసంఘం అధ్యక్షుడు పూరెల్ల మొండయ్యగౌడ్, చీకటి వీరస్వామిగౌడ్, రంగు రాజయ్యగౌడ్, మడ్డి శంకరయ్య గౌడ్, భూసారపు రాములుగౌడ్, బత్తిని తిరుపతి గౌడ్, చీకటి మల్లయ్యగౌడ్, పూరెల్ల శ్రీనివాస్‌గౌడ్, నారగోని సతీశ్‌గౌడ్, కోట లాలయ్యగౌడ్, గీత కార్మికులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

ఓదెల: అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని కనగర్తిలో ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లు దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలిచాయన్నారు. నియోజకవర్గంలో ప్రతిమండలకేంద్రం వరకు డబుల్ రోడ్డు నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి జరగలేదన్నారు. కార్యక్రమంలో సర్పంచులు గుండేటి మధు, దామోదర్‌రెడ్డి, పులుగు తిరుపతిరెడ్డి, ఎంపీటీసీలు ఆరెల్లి మొండయ్య పెద్దపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ ఐరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు సదాశివ్, స్వామి, డాక్టర్ సతీశ్, శ్రీకాంత్, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

హరిపురంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. మృతుల కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండేటి మధు, ఉపసర్పంచ్ నాగరాజు, నాయకులు అమ్ముల భిక్షపతి, శివారెడ్డి పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికసాధికారిత సాధించాలి

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలతో మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. ఓదెలలో స్వశక్తిసంఘాల మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎం లత మంగేశ్వరీ, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమానికే పథకాలు



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రమౌళి

సుల్తానాబాద్ : కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారా అని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కాదాసీ చంద్రమౌళి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు అక్రమ దందాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వం అన్నివర్గాల వారికి అండగా నిలిచేందుకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హయాంలో గ్రామాల్లో మౌలిక వసతులు సమకూరాయన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గణపతి, వివిధ సంఘాల నాయకులు శీలం శంకర్, పొన్నాల అంజయ్య, న్యాతరి ప్రభాకర్, కాశీ చరణ్, రఫిక్, మధు, సది, సంపత్, సర్వేష్, మల్లికార్జున్, ఏకశిలా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

జూలపల్లి: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి సూచించారు. మండలంలోని చీమలపేటలో శనివారం గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించగా సర్పంచ్ తొంటి పద్మ బుచ్చయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్వర పీడితులకు పలు పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారి మాట్లాడుతూ ఇంటి ఆవరణలో నీటి నిల్వ లేకుండా, దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారుట. వైద్య శిబిరంలో ఏఎన్ఎం పోలోజు అరుణ, ఎంఎల్‌హెచ్‌పీ ఆంజలి, ఆశాలు పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు కానుకగా బతుకమ్మ చీరలు



చీరలు పంపిణీ చేస్తున్న మేయర్ అనిల్‌కుమార్



బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్

కోల్‌సిటీ: గోదావరిఖని తిరుమలనగర్‌లో శనివారం మహిళలకు రామగుండం నగరపాలక సంస్థ మేయర్ బంగి అనిల్‌కుమార్ బతుకమ్మ చీలు పంపిణీ చేశారు. బతుకమ్మ పండుగ సందర్భంగా సీఎం కేసీఆర్ మహిళలకు కానుకగా చీరలు అందిస్తున్నారన్నారు. 42వ డివిజన్ కార్పొరేటర్ బాల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన బాల మీనాక్షి, డీలర్ అశోక్, ఆర్పి శ్రీకళ పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 16వ డివిజన్‌లో శనివారం డివిజన్ కార్పొరేటర్ మందల కిషన్ రెడ్డి బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. మున్సిపల్ సిబ్బంది శ్రీనివాస్, డీలర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జాఫర్‌ఖాన్‌పేటలో..

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని జాఫర్‌ఖాన్‌పేటలో సర్పంచ్ దొమ్మటి శ్రీనివాస్ మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. వార్డుసభ్యులు, పంచాయతీ కార్యదర్శి, మహిళలు పాల్గొన్నారు.

ముర్మూర్‌లో..

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్‌లో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. సర్పంచ్ స్వామి, ఎంపీటీసీ రమేశ్, అంగన్‌వాడీ నిర్వాహకురాలు పెండ్యాల విమలమ్మ, బీఆర్ఎస్ ప్రతినిధులు తదితరులున్నారు.

డిమాండ్లు పరిష్కరించాలి



హెచ్ఆర్ మేనేజర్‌తో సమావేశమైన కార్మికులు

పాలకుర్తి: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారం కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కాంట్రాక్ట్ కార్మికసంఘం ప్రధాన కార్యదర్శి కాల్వ అంజయ్యయాదవ్ కంపెనీ అధికారులను కోరారు. శనివారం కంపెనీ హెచ్ఆర్. మేనేజర్ గోవిందరావును కాంట్రాక్ట్ కార్మికులు కలిశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుండానే యాజమాన్యం తిరిగి ఎన్నికలకు సమాయత్తం అవుతుందని, యాజమాన్యం మొండివైఖరి వీడి కార్మికులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో పోచమల్లు, తలారి శంకర్, చిలగాని రాజేశం, తీగల తిరుపతి, రెడపాక మల్లేశ్, కట్కూరి సురేశ్, తిరుపతి, కొంరయ్య, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

'ఆరెంద'కు బస్సు నడపాలి

మంథని: మండలంలోని ఆరెంద గ్రామానికి బస్సు నడపాలని కోరుతూ ప్రయాణికులు శనివారం రాత్రి బస్టాండ్‌లో గేట్ల వద్ద ధర్నా చేశారు. బస్సుల ఆలస్యంతో ఇబ్బంది పడుతున్నామని విద్యార్థులు, ప్రయాణికులు వాపోయారు. కంట్రోలర్‌ను సంప్రదిస్తే బస్సు లేదని దాటవేస్తున్నారన్నారు. పోలీసులు డిపో మేనేజర్‌తో మాట్లాడి బస్సును సమకూర్చడంతో ధర్నా విరమించారు. ధర్నాకు కాంగ్రెస్, సీపీఎం, ఎస్ఎఫ్ఐ నాయకులు మద్దతు తెలిపారు.

బీఎస్పీ జెండా ఎగరవేస్తాం

మంథని: రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో బీఎస్పీ పార్టీ జెండా ఎగరవేస్తామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి అట్టం రమేశ్ అన్నారు. శనివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీని ప్రజలు నమ్మడం లేదన్నారు. కార్యక్రమంలో జోనల్ మహిళా కన్వీనర్ కుమ్మరి సవిత, కార్మిక విభాగం రాష్ట్ర కో కన్వీనర్ వేగా నరేశ్, జిల్లా కోశాధికారి కందుల రాజన్న, మంథని యోగ వర్గం అధ్యక్షుడు రామిళ్ల రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.